# నెల్లూరు ముచ్చట్లు
## విశేషాలు

### ఎస్పీ ఆనందం

జిల్లా ఎస్పీ సివి. నరసయ్యకు డిఐజీగా ప్రమోషన్ లభించింది. జూలై 28తేది ప్రమోషన్ల విషయమై సమావేశమైన సెలక్షన్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకొంది. ఆయనకు పోస్టింగ్ ఇచ్చే ఫైల్ ప్రస్తుతం ముఖ్యమంత్రి ముందున్నట్లు తెలిసింది. నరసయ్య విశాఖపట్నంలో పోస్టింగ్ కోరుకొంటున్నారు. ఈ వారంలోనే ఆయన బదలీ ఉత్తర్వులు రావచ్చు. తాను చాలా చోట్ల పోలీస్ అధికారిగా పనిచేసినా, నెల్లూరులోనే స్వేచ్ఛగా, ఆనందంగా పనిచేయగల్గినట్లు ఎస్పీ తన సన్నిహితులతో చెప్పుకొంటున్నారట. నిజమేగా, అధికారులు పనిచేసి పేరు సంపాదించుకోవాలన్నా, బాగా గడించాలన్నా నెల్లూరులా అన్నివిధాలఅనుకూలమైన ప్రదేశం దొరకదు గదా?

### జలసంరక్షణ నిధులు గోల్మాల్

జిల్లాలో జల సంరక్షణ పథకానికి కేటాయించిన నిధులు గోల్మాల్ అయినట్లు గోలగోలగా వుంది. పాత కలెక్టర్ బదలీ అయ్యాక కూడా కోవూరు, సూళ్లూరుపేట నియోజక వర్గాలకు సంబంధించి పెద్ద మొత్తంలో అనుమతి మంజూర్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త కలెక్టర్ తన నిత్య ఫైళ్ల పరిశీలనలో భాగంగా జల సంరక్షణ నిధుల ఫైళ్లు ఒకసారి చూస్తే బాగుంటుందేమో?

### పోలీస్ నుంచి తప్పించుకొన్న వివేకా

ఈ నెల 1తేది నెల్లూరు వెంకటేశ్వరపురంలో జరిగిన జన్మభూమి సభను భగ్నం చేశారన్న ఆరోపణపై నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయగా, నాటకీయంగా తప్పించుకొన్నారు. ఆయనను అదుపులోకి తీసుకొన్న పోలీసులు డిఎస్పీ జీపు ఎక్కించి నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా ట్రాఫిక్ రద్దీ వల్ల పెన్నా వంతెనపై జీపు ఆగింది. వివేకానందరెడ్డి సినిమాల్లో ఛేజింగ్ చేసినట్లు జీపులోంచి దూకేయగానే, వెనువెంటనే ఆయన స్వంత కారొచ్చింది. దానిలో ఎక్కేసిన వివేకానందరెడ్డి 12, 36 వార్డులకు కూడా వెళ్లి అక్కడ కూడా జన్మభూమి సభలు, తన సహజ ధోరణిలోనే జరగకుండా చేశారు. ఛేజింగ్ చేసి తప్పించుకొంటే వివేకానందరెడ్డి కాబట్టి పోలీసులు ఊరుకొన్నారుగాని, మిగతా ఎవరైనా అయితే గమ్మునుండేవారా?

### మిలేనియం గడియారం ఆగిపోయింది

2వేల సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామనే దానికి తీపి గుర్తుగా నెల్లూరు ఆర్టీసి బస్టాండు వద్ద మునిసిపాలిటీ 5లక్షలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన మిలేనియం గడియారం ఆగిపోయింది. టౌన్ మధ్యలో వున్న గడియారం కాబట్టి వెంటనే మరమ్మత్తులు చేయిస్తే మునిసిపాలిటీ పరువు నిలబడుతుంది.

### కొత్త జాయింట్ కలెక్టర్

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా షంషేర్ సింగ్ రావత్ నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం ఇక్కడకు బదలీ చేసింది. 1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన రావత్ సబ్‌కలెక్టర్‌గా, ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, జడ్పీసిఇఓ, డిఆర్‌డిఎ పిడిగా పనిచేసిన అనుభవం వుంది. కొత్త కలెక్టర్‌కు ఉత్సాహపరుడైన జాయింట్ కలెక్టర్ తోడైతే జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల పని తీరు బాగుపడుతుంది. రావత్‌కు మా స్వాగతం!

### ధర్మారెడ్డిపై విచారణ

ఆర్టీసి ఆర్ఎంగా వుంటూ సస్పెండ్ అయిన ధర్మారెడ్డిపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు ప్రత్యేక అధికారిని నియమించారు. గతంలో నెల్లూరు ఆర్టీసిలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌గా పనిచేసిన మాథుర్ తుది విచారణ జరిపి వున్నతాధికార్లకు నివేదిక సమర్పిస్తారు.

### ఎక్సైజ్ ఎస్‌పి మారాడు

జిల్లాలో విచ్చలవిడిగా బెల్టు షాపులు, ప్రతి బ్రాందీ షాపుకు అనుబంధంగా బార్లు, లిక్కరు సిండికేట్లు ఏర్పాటు చేసి బాగా గడించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.గంగాధరం బదలీ అయ్యారు. ఆయనకు హైదరాబాద్‌లోని షావాలిస్ డిస్టిలరీ ప్రత్యేకాధికారిగా బదలీ చేసారు. ఆయన స్థానంలో గుంటూరు నుంచి టి. ప్రసాద్‌ను పంపగా, 2తేది బాధ్యతలు తీసుకొన్నారు. ఎక్సైజ్ శాఖలో ఇంటలిజెన్స్ పార్టీని ఏర్పాటు చేస్తానని ప్రకటించిన ప్రసాద్ పనితీరును నెల తర్వాత చెప్తాం!




నెల్లూరు మాడరన్ స్కూల్‌లో మిలీనియం ఆడిటోరియంను ప్రారంభిస్తున్న ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి, ప్రక్కన ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ విజయకుమార్ రెడ్డి.

### మాడరన్ స్కూల్‌లో ఇళ్లమంత్రి

ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి 3తేది నెల్లూరు సరస్వతి నగర్‌లోని మాడరన్ స్కూల్‌లో మినీ ఆడిటోరియంను ప్రారంభించారు. మాడరన్ స్కూల్‌లోని సరికొత్త టెక్నాలజీ, విశిష్ట బోధన పద్ధతులను చూసి మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్కూల్‌లోని క్లాసు రూముల్లో కొత్తగా పెట్టిన ఆడియో వీడియో కెమెరా సిస్టమ్‌ను కావలి ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. ఈ పద్ధతి వల్ల ప్రతి క్లాసులో ఏం జరుగుతుందనేది కరస్పాండెంట్, ప్రిన్సిపల్ తమ తమ రూముల్లోనుంచే గమనించవచ్చు. ఈ సందర్భంగా మాడరన్

తరువ 7వ పేజీలో


## శ్రద్ధాంజలి



మా యింటి వెలుగు, మా అభివృద్ధికి కారకురాలు,
మా తల్లిగారైన

# మాదాల రాములమ్మ గారు

29.7.2000 తేది శనివారం మాకు దూరమై భగవంతునికి చేరువైనారు. ఆమె ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

## పెద్దకర్మ

10.8.2000 తేది గురువారం, దుత్తలూరు మండలం, నర్రవాడ గ్రామంలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

మాదాల తిమ్మయ్య
మాదాల గోవిందయ్య
మాదాల చిన తిమ్మయ్య
మాదాల జానకిరామ్ (మాజీ మంత్రివర్యులు)
మరియు కుటుంబసభ్యులు

# శుభాకాంక్షలు

అందరికీ ఆత్మీయుడైన మా చిన్నాయన



# డాక్టర్ సి.యం.కె. రెడ్డి గారు

(డాక్టర్ చిల్లకూరు ముద్దుకృష్ణారెడ్డి)

దేశంలోనే అత్యున్నత పురస్కారం **డాక్టర్ బి.సి. రాయ్ అవార్డును**

రాష్ట్రపతి శ్రీ. కె.ఆర్. నారాయణన్ గారి చేతులు మీదుగా స్వీకరించి

5.8.2000 తేది **డా. బెజవాడ గోపాలరెడ్డి గారి అవార్డు** స్వీకరించేందుకు

నెల్లూరు విచ్చేస్తున్న శుభసందర్భంలో

## హృదయపూర్వక శుభాకాంక్షలు.

**చిల్లకూరు సుధీర్ రెడ్డి**

పోట్లపూడి

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zamin Ryot Press, Nellore.